


18 వ వసంతంలోకి

నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్





గురువారం 13 మార్చి 2025 పేజీలు 8


# ఎమ్మెల్యే పాదయాత్ర



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : కవాడిగూడ డివిజన్‌లోని ఆర్యసమాజ్ గల్లీలో సమస్యలను ముషీరాబాద్ ఎమ్మెల్యే బస్తీవాసులను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో ముఠాగోపాల్‌తో పాటు బీఆర్ఎస్ నేత ముఠాజయసింహ, బీఆర్ఎస్ నేతలు, బస్తీవాసులు ఈ బస్తీ పర్యటన, పాదయాత్రలో పాల్గొన్నారుముషీరాబాద్ ఎమ్మార్వో కార్యాలయంలో ఎమ్మెల్యే షాదిముబారక్ చెక్కులను లబ్దిదా రులకు అందించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రాణాప్రతాప్ సింగ్ పాల్గొన్నారు.

# నామినేటెడ్ సభ్యురాలిగా భానుక నర్మదా మల్లికార్జున ప్రమాణ స్వీకారం

## కంటోన్మెంట్ సభ్యురాలిగా భానుక నర్మదా ఎంపిక అవడం శుభ పరిణామం : ఎంపీ ఈటల రాజేందర్






హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో ; కంటోన్మెంట్ బోర్డు సివిలియన్ నామినేటెడ్ సభ్యురాలిగా భానుక నర్మదా మల్లికార్జున ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్ హాజరయ్యారు. జేబీఎస్ నుండి కంటోన్మెంట్ కార్యాలయం వరకు భాజాపా శ్రేణులు ర్యాలీగా ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్ మాట్లా డుతూ కంటోన్మెంట్ సభ్యురాలిగా భానుక నర్మదా ఎంపిక అవడం శుభ పరిణామమని అన్నారు. కేంద్ర రక్షణ శాఖ ఆధీనంలో ఉండే కంటోన్మెంట్ బోర్డుకు మహిళను నామినేటెడ్ సభ్యురాలుగా ఎన్ను కోవడం ప్రథమమని అన్నారు. కంటో న్మెంట్ లో నెలకొన్న రహదారులు, డ్రైనేజీ, ఇతర సమస్యలను పరిష్కరించేందుకు కేంద్రం నుండి నిధులు తీసు కు రావడంలో నామినేటెడ్ సభ్యురాలు పాత్ర కీలకంగా మారనుందని అన్నారు. త్వరలో నే కంటోన్మెంట్ బోర్డుకు ఎన్నికలు వస్తాయని అన్నారు. కం టో న్మెంట్ ప్రాంతాన్ని అభివృాఎద్ధి చేయడమే లక్ష్యంగా కేంద్రం పనిచేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

# మల్కాజిగిరిలో ఆసుపత్రుల తనిఖీ

- నిబంధనలు పాటించడంలేదని.. అనుకృష్ణ ఆసుపత్రి సీజ్
- డిఎం ఆసుపత్రికి నోటీసులు జారీ







మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరిలోని పలు ఆసు పత్రులను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్యాధికారి డా.సి. ఉమాగౌరీ, మల్కాజిగిరి డివిజన్ ఉప జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా.శోభ రాణి తో కలిసి తనిఖీ చేశారు. ఇందులో భాగంగా వారు మల్కాజిగిరి లోని అనుకృష్ణ, డిఎం ప్రైవేటు ఆసు పత్రిలను సందర్శించి, ఆయా ఆసుపత్రుల రికార్డు లను వ పరిశీలించారు. ఈ ఆసుపత్రులు నిర్వహ ణలో నిబంధనలు పాటించడం లేదని, సిఈఏ ప్రక్రియలకు సంబంధించిన సూచన లను పేర్కొనక పోవడం, సంబంధిత ఉద్యోగులు అందుబాటు లో లేకపోవడం, సంతకం చేయని నివేదికలు, తప్పనిసరి రిజిస్టర్‌లను నిర్వహించక పోవడం,ఆసుపత్రి కార్యక్రమాలు ఆన్‌లైన్‌లో సమర్పించడం లేదని వైద్యాధికారిణి తెలిపారు. ఎంట్రీలు, క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ కింద పలు నిబంధన లు, సెక్షన్ల ప్రకారం మల్కాజ్గిరి ప్రాంతంలో ఉన్న అనుకృష్ణ ఆసుపత్రిని సీజ్ చేయడంతో పాటుగా, డిఎం ఆసుపత్రికి నోటీసులు ఇచ్చామని జిల్లా వైద్యాధికారి డా.సి. ఉమాగౌరీ తెలిపారు.

# తాగు నీరు సమస్యను పరిష్కరించండి

- వెంగళరావునగర్‌లో తాగునీటితో తీవ్ర ఇబ్బందులు
- జలమండలి అధికారులకు వినతిపత్రం
- డాక్టర్ పి.వి.రవి శేఖర్‌రెడ్డి



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : వేసవికి ముందే భూగర్భ జలాలు అడుగంటి పోయి చుక్కనీరు లేని పరిస్థితి, నీటి ఎద్దడి తీవ్రత తలెత్తడంతో రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ పి.వి.రవి శేఖర్‌రెడ్డి వెంగళరావు నగర్ కాలనీ పెద్దలతో కలిసి వాటర్ వర్క్స్ కార్యాలయానికి చేరుకుని వాటర్ వర్క్

మిగతా 2లో

## జూనియర్ కాలేజీ పాలిటెక్నిక్ కాలేజీ ఉపాధ్యాయుల ఉద్యోగ నియామక పత్రాల అందజేత కార్యక్రమం

ముషీరాబాద్ / రవీంద్ర భారతి మేజర్ న్యూస్ : ఉద్యోగ నియామక పత్రాల అందజేత కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి రవీంద్ర భారతిలో పాల్గొన్నారు.మొత్తం 1532 ఉద్యోగాలను భర్తీ చేశారు. ఉద్యోగ నియామక పత్రాలు అందుకున్న అందరికీ అభినందనలు తెలిపారు సీఎం .ఇది కేవలం ఉద్యోగం మాత్రమే కాదు ఇది ఒక భావోద్వేగం అన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో నిరుద్యోగుల పాత్ర క్రియాశీలకమైందనికానీ గత ప్రభుత్వం నిరుద్యోగుల విషయంలో చిత్తశుద్ధి చూపలేదని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పాటులో యువత కృషి, పట్టుదల ఉందని సీఎం పేర్కొన్నారు.గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల నిరుద్యోగుల జీవితంలో పన్నెండేళ్ళు వృథా అయిందన్నారు.అందుకే ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 55163 ఉద్యోగాలను భర్తీ చేశామన్నారు.తెలంగాణ ఉద్యమానికి పునాదిగా మారిన నిరుద్యోగుల సమస్యకు కాంగ్రెస్ ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపామన్న సంతృప్తి తమకుందన్నారు.దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే ఉందని దేశ ఆర్థిక భవిష్యత్ విద్యాశాఖతో ముడిపడి ఉందన్నారు.అలాంటి శాఖలో ఉద్యోగ నియామక పత్రాలు అందుకోవడం గొప్పవిషయం అన్నారు సీఎం .ఎంతో కాలంగా పెండింగ్ లో ఉన్న టీచర్ల బదిలీలు, పదోన్నతుల సమస్యను పరిష్కరించి విద్యాశాఖను ప్రక్షాళన చేశామన్నారు. విద్యా ప్రమాణాలు తగ్గిపోవడం ఆందోళన కలిగించే విషయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది తెలంగాణ రాష్ట్రానికి అవమానకరమన్నారు.అందుకే విద్య ప్రమాణాలు పెంచేందుకు మీరంతా ఒక భావోద్వేగంతో ఉద్యోగ బాధ్యత నిర్వర్తించాలని పేర్కొన్నారు..ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను తీర్చిదిద్దాలని సూచించారు.ప్రతీ ఏటా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతోంది ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరుగుతోందనిఎక్కడ లోపం ఉందో ఒక్కసారి ఆలోచన చేయండి అన్నారు. విద్యార్థులపై ప్రభుత్వం పెట్టేది ఖర్చు కాదు.. అది వారి భవిష్యత్ కు పెట్టుబడని పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఎందుకు తగ్గుతుందో మూలాలను పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు.ప్రభుత్వ స్కూళ్లలో విద్యాప్రమాణాలు పెంచేందుకే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ను నిర్మించబోతున్నాం ఇటీవలే 55 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కోసం రూ.11000 కోట్లు కేటాయించాం విద్యార్థి, నిరుద్యోగుల్లో నైపుణ్యాన్ని పెంచేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం.ప్రపంచంతో పోటీపడేలా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చి దిద్దాల్సిన అవసరం ఉంది.- అని సీఎం పేర్కొన్నారు.వచ్చే ఒలంపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీతో పాటు, యంగ్ ఇండియా స్పోర్ట్స్ అథారిటీని ఏర్పాటు చేసుకుంటున్నాం క్రీడల్లో రాణించిన వారికి ప్రభుత్వం ప్రోత్సాహం కల్పిస్తోంది క్రికెట్ లో రాణించిన సిరాజ్ కోసం నిబంధనలు సడలించి ఉద్యోగం ఇచ్చాం బాక్సింగ్ లోరాణించిన నిఖత్ జరీన్ కు డీఎస్పీ ఉద్యోగం కల్పించాం పారాలింపిక్స్ లో రాణించిన దీప్తి జీవాంజీకి ఇంటి స్థలంతో పాటు ఉద్యోగం ఇచ్చాం కొంతమంది స్ట్రెచర్ స్ట్రెచర్ అని మాట్లాడుతున్నారుస్ట్రెచర్ ఉందని విర్రవీగినవారు స్ట్రెచర్ మీదకు వెళ్లారు స్ట్రెచర్ అనేది స్థానానికి తప్ప వ్యక్తులకు ఉండదుకెసీఆర్ మాకు వారసత్వంగా ఇచ్చింది అప్పులు, తప్పులు మాత్రమే ప్రతీ నెలా రూ. 6500 కోట్లు కెసిఆర్ చేసిన అప్పులు తప్పులకే సరిపోతుంది రాష్ట్రానికి కెసిఆర్ ఆర్థికంగా క్యాన్సర్ ఇచ్చారు క్యాన్సర్ ముదురుతుంటే రాష్ట్రం దివాళా తీసిందంటారా అని అంటున్నారు వాస్తవాన్ని ఎన్నాళ్ళు దాచిపెడతారు? నేను వాస్తవాలు చెబుతుంటే దిగిపో దిగిపో అని మాట్లాడుతున్నారు- అని సీఎం పేర్కొన్నారు. కే సీ ఆర్ కుటుంబం మొత్తం ఫ్యామిలీ ప్యాకేజ్ లా అబద్దాలు మాట్లాడుతున్నారు అబద్ధాల ప్రాతిపదికన నేను రాష్ట్రాన్ని నడపను.. వాస్తవాలు మీతో పంచుకుని రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తాతెలంగాణలో భావితరాల భవిష్యత్ నిర్మాణానికి మీ సహకారం అవసరం - అని నియామక పత్రాలు అందుకున్న వారికి సీఎం సందేశం ఇచ్చారు. :

## తాగు నీరు సమస్యను పరిష్కరించండి

**మొదటి పేజి తరువాయి :**మేనేజర్ సూర్య ప్రకాష్‌ను కలసి సమస్య తీవ్రతను వివరించారు. రోజు విడిచి రోజు వచ్చే తాగు నీరు గత నెల రోజులుగా తాగునీరు సరఫరా సరిగా రావడం లేదని, దీనికి తోడు లో ప్రెషర్‌తో సరఫరా కావడంతో పలు కాలనీవాసులతో పాటు బస్తీ వాసులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని, తాగు నీటి సరఫరా సమయమును పెంచి హై ప్రెషర్‌తో సరఫరా జరిగేలా వాటర్ ట్యాంకర్స్ కూడా బుక్ చేసిన వెంటనే సరఫరా చేసే విధముగా చర్యలు తీసుకోని తద్వారా నీటి సమస్య తీవ్రతను నివారించే విధముగా చర్యలు చేపట్టాలని డాక్టర్ రవిశేఖర్ రెడ్డి వాటర్ వర్క్స్ మేనేజర్ సూర్య ప్రకాష్‌ను కోరి కాలనీ వాసులతో కలసి ఆయనకు వినతి పత్రం అందజేశారు. దీనికి స్పందించిన వాటర్ వర్క్స్ మేనేజర్ తాగు నీటి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెంగళరావు నగర్ కాలనీకి చెందిన రిటైర్డ్ సూపరిండెంట్ ఆఫ్ జైల్స్ రంగారావు, సీనియర్ సిటిజెన్ ఫోరం ఉపాధ్యక్షుడు సారంగరావు, హైకోర్టు న్యాయవాది లక్ష్మీకాంతరావు, వాస్తు శిల్పి వెన్ను అశోక్ కుమార్, మైనారిటీ నాయకుడు గౌస్ ఖాన్, నాగరాజు, కాలనీ పెద్దలు సాంబయ్య, ప్రసాద్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## బిఎన్‌రెడ్డినగర్ ఫేస్ - 1 పార్క్‌లో ఓపెన్ జిమ్‌ను పరిశీలించిన కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని బిఎన్‌రెడ్డినగర్ కాలనీ ఫేస్ - 1 పార్క్‌లోని ఓపెన్ జిమ్ ఎక్విప్‌మెంట్‌ను కాలనీ వాసులతో కలిసి కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పరిశీలించారు. 21 లక్షల రూపాయల నిదులతో ఏర్పాటు చేసిన చిల్డ్రన్స్ ప్లే ఎక్విప్‌మెంట్స్, ఓపెన్ జిమ్‌ల ఏర్పాటుతో కాలనీవాసులకు వాకింగ్ తో పాటు వ్యాయామం చేసుకునే వె సులు బాటు దొరికిందని ఈ సందర్భంగా కార్పోరేటర్ పేర్కొన్నారు. వ్యాయామం కోసం ప్రైవేట్‌లో డబ్బులు చెల్లించే వారికి ఈ ఓపెన్ జిమ్ ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందన్నారు. కాలనీలను అభివృద్ధి చేయడంతో పాటు కాలనీల వాసుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం అందుబాటులో ఉంటానని సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తానని ఈసందర్భంగా కార్పోరేటర్ లచ్చిరెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు పురుషోత్తమ్‌రెడ్డి, దేవీ పోచమ్మ ఆలయ చైర్మన్ ప్రదీప్‌రెడ్డి, ధన్‌రాజ్, లక్ష్మారెడ్డి, బిక్షపతి, నవీన్, రాములు, రవి, పెటారెడ్డి, జలంధర్‌రెడ్డి, కాశిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## న్యూయార్క్ టి.టి.ఏ.రీజనల్ వైస్ ప్రెసిడెంట్‌గా జయప్రకాశ్ ఏంజపురి నియామకం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః టి.టి.ఏ. స్థాపక అధ్యక్షులు డా. పైళ్ళ మల్లారెడ్డి సారథ్యంలో 2025-26 సంవత్సరానికి న్యూయార్క్ ప్రాంతీయ ఉపాధ్యక్షుడిగా ప్రఖ్యాత మారథాన్ రన్నర్ జయప్రకాష్ ఏంజపురిని నియమించినట్లు టి.టి.ఏ. అధ్యక్షులు మల్లిపెద్ది నవీన్‌రెడ్డి తెలిపారు. రీజనల్ వైస్ ప్రెసిడెంట్‌గా నియమితులైన జయప్రకాష్‌ని టి.టి.ఏ. వ్యవస్థాపకులు డా. పి.మల్లారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. జయప్రకాశ్ అంతర్జాతీయ స్థాయిలో ప్రఖ్యాతిగాంచిన మారథాన్‌లో రన్నర్‌గా,గత 16 సంవత్సరాలుగా పలు సేవా సంస్థల్లో తనవంతు విశేషమైన సేవలు అందించారన్నారు. ఆయన న్యూయార్క్‌లోని తెలుగు లిటరరీ అండ్ కల్చరల్ అసోసియేషన్ కు 51వ అధ్యక్షుడిగా తనవంతు సేవలందించారు. ప్రపంచ వ్యాప్తంగా18 మారథాన్లను దిగ్విజయంగా పూర్తి చేశారని,ఆరు ప్రపంచ ప్రధాన మారథాన్‌లను పూర్తిచేసిన మొట్ట మొదటి తెలుగు వ్యక్తిగా ఎంతో ఖ్యాతిని గాంచారన్నారు. గతంలో ఆర్.వి.పి.గా సేవలందించిన సత్యా ఎన్ రెడ్డి గగ్గెనపలికి ప్రత్యేకంగా టి.టి.ఏ. కృతజ్ఞతలు తెలియజేస్తుందన్నారు. కొత్త నాయకత్వాన్ని టి.టి.ఏ. సాదరంగా ఘన స్వాగతం పలుకుతుందని టి.టి.ఏ.అధ్యక్షులు మల్లిపెద్ది నవీన్‌రెడ్డి,కోశాధికారి సహోదర పెద్దిరెడ్డి,మ్యాట్రిమోనియల్ డైరెక్టర్‌గా ఉషారెడ్డి మన్నేం,బోర్డు ఆఫ్ డైరెక్టర్లుగా రంజీత్ క్యాతం,లిటరరీ అండ్ సావనీర్ డైరెక్టర్‌గా శ్రీనివాస్ గూడూరులు నియమితులయ్యారన్నారు. టి.టి.ఏ.కోర్ టీమ్‌లోని మల్లిక్‌రెడ్డి,రామకుమారి,సత్యా ఎన్ రెడ్డి,సునీల్‌రెడ్డి,వాణి సింగిరికొండ,హరి చరణ్,సౌమ్యశ్రీ,విజయేందర్ బాషా,భరత్, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# అపోలో డయాలసిస్ క్లినిక్స్ సమాజ సేవలో ముందడుగు

## 700 మంది వికలాంగులు, పేదలకు ఉచిత కిడ్నీ ఆరోగ్య పరీక్షలు, పోషక భోజన పంపిణీ




హైదరాబాద్, మేజర్ న్యూస్: ప్రపంచ కిడ్నీ దినోత్సవాన్ని పురస్కరించుకుని, అపోలో డయాలసిస్ క్లినిక్స్ సికింద్రాబాద్లోని బన్సీలాల్ పేట వికలాంగుల సేవా సంస్థలో ప్రత్యేక సేవా కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమం లో 700 మంది వికలాంగులు, పేద ప్రజలకు ఉచిత మూత్రపిండ ఆరోగ్య పరీక్షలు అందించడంతో పాటు, పోషకాహార భోజనం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అపోలో డయాలసిస్ క్లినిక్స్ వైద్య నిపుణులు, స్వచ్ఛంద సేవకులు పాల్గొని, మూత్రపిండ ఆరోగ్యం, దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధి ప్రమాదాలు, ఆరోగ్యకరమైన జీవనశైలి మార్పుల గురించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అపోలో డయాలసిస్ క్లినిక్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సుధాకర రావు మాట్లాడుతూ, మేము ఆరోగ్య సంరక్షణను అందరికీ చేరువ చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. ముందుగా కిడ్నీ వ్యాధిని గుర్తించడం ఎంతో అవసరం. ఈ ఉచిత పరీక్షల ద్వారా ప్రజలకు తమ ఆరోగ్య స్థితి అర్థమవ్వడమే కాకుండా, అవసరమైనప్పుడు తగిన వైద్యసలహా తీసుకోవడం గురించి అవగాహన కల్పించడమే మా ప్రధాన ఉద్దేశ్యం. అని తెలిపారు. ఈ కార్యక్రమంలో 5,000కి పైగా ఉచిత మూత్రపిండ ఆరోగ్య పరీక్షలు నిర్వహించ గా,మూత్రపిండాల ఆరోగ్యం పరిరక్షణకు ముందస్తు జాగ్రత్తలు ఎంత ముఖ్యమో ప్రజలకు వివరించారు.అపోలో డయాలసిస్ క్లినిక్స్ దేశవ్యాప్తంగా నాణ్యమైన డయాలసిస్ చికిత్స అందించడంతో పాటు, మూత్రపిండ ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తోంది. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించి, సమాజ ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు తమ కృషి కొనసాగిస్తామని సంస్థ ప్రతినిధులు తెలిపారు.




## గుర్తు తెలియని వ్యక్తి మృతి



అమీర్ పేట,మేజర్ న్యూస్:సనత్ నగర్ పోలీసు స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి మృతి చెందిన దుర్ఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మార్చి 10 అర్ధరాత్రి సమయంలో దీన్ దయాల్ నగర్ గో గ్యాస్ గోదాం వద్ద రోడ్డుపై ఓ వ్యక్తి చలనం లేకుండా పడి ఉన్నాడు.పౌరులు ఇచ్చిన సమాచారం మేరకు సనత్ నగర్ పోలీసులు అక్కడకు చేరుకున్నారు.ఆ వ్యక్తి మరణించినట్లుగా గుర్తించారు.శరీరాన్ని గాంధీ మార్చురీకి తరలించామని వెల్లడించారు.మృతుడి గురించిన వివరాలేమి తెలియలేదన్నారు.వయసు 50 నుంచి 60 సంవత్సరాలు ఉంటుందని పేర్కొన్నారు.ఎవరైనా మృతుడిని గుర్తిస్తే సనత్ నగర్ పోలీసు స్టేషనులో గానీ,సెల్ నెంబర్లు 8331013246, 9440867106, 9490617132లో గానీ సమాచారం ఇవ్వాలని కోరారు.

## రంగోలి 2025 కార్యక్రమానికి హాజరైన ప్రముఖ నటీ నటులు




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : జె ఎస్ క్రియేషన్స్ నిర్వహిస్తున్న రంగోలి 2025 కార్యక్రమానికి సంబంధించిన కార్యక్రమానికి నిర్వాహకులు శరత్, జిబిన్ తో పాటు నటీనటులు కీర్తి క్వీన్, మేఘనా చౌదరి, మేరీ సింథియా, సూరజ్, రమ్య హాజరయ్యారు.కార్యక్రమ నిర్వాహకుడు శరత్ మాట్లాడుతూ, మార్చి 14న రంగోలిక్ 2025ను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వేడుకకు వయస్సు పరిమితి లేకుండా ఎవరైనా హాజరు కావచ్చని, పిల్లల కోసం ప్రత్యేక వినోద కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. భద్రత కోసం సీసీ కెమెరాలు, పురుషులు మరియు మహిళా బౌన్సర్లను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ వేడుకలో ముఖ్య ఆకర్షణగా రెయిన్ డ్యాన్స్ ఉంటుందని, ఐదుగురు సంగీత నిపుణులు వినోదాన్ని పంచుతారని వివరించారు. సెలబ్రిటీలు, ప్రభావశీలులు హాజరై కార్యక్రమాన్ని మరింత విశేషంగా మార్చనున్నారని తెలిపారు. భాంగ్ మరియు వివిధ రకాల భోజనపు కేంద్రాలు అందుబాటులో ఉంటాయని చెప్పారు.మిస్ ఇండియా విజేత మేరీ సింథియా మాట్లాడుతూ, ఈ వేడుక హైదరాబాద్‌లో అత్యుత్తమంగా నిలుస్తుందని, ప్రతి ఒక్కరూ కుటుంబంతో కలిసి పాల్గొనాలని సూచించారు. నటీమణి మేఘనా చౌదరి మాట్లాడుతూ, మాదాపూర్ వాకిన్ డ్రైవ్‌లో ఈ కార్యక్రమం జరుగుతుందని, టికెట్లు ముందుగా బుక్ చేసుకుని హోలీ వేడుకను ఆస్వాదించాలని కోరారు. నటుడు సూరజ్ మాట్లాడుతూ, రంగోలిక్ 2025లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని, అందరూ హాజరై ఉత్సాహంగా హోలీ జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ వేడుకకు 1500 నుండి 2000 మంది హాజరు కావచ్చని అంచనా వేస్తున్నారు. టికెట్ ధరలు రూ.99 నుండి రూ.3999 వరకు ఉంటాయని, ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా సేంద్రీయ రంగులు మరియు మంజీర నీటిని ఉపయోగిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ట్రాఫిక్ మరియు పోలీస్ శాఖ అనుమతులతో, మార్చి 14న ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు హోలీ వేడుక జరగనుంది.

## సీసీఎల్ విద్యార్థిని శాంతిలతకు సత్కారం



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : బాలాజీ ఇంటర్నేషనల్ ఆర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళాదినోత్సవం త్యాగరాయగానసభలో జరిగింది. ఈసందర్భంగా సిటీసెంట్రల్ లైబ్రరీ(సీసీఎల్) విద్యార్థిని, గాయని సీహెచ్ శాంతిలతను ఆత్మీయంగా సత్కరించారు.



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని ఆర్ కె హౌసింగ్ సొసైటీలో నూతనంగా నిర్మిస్తున్న యూజీడి పనులను బుధవారం కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అరుణ, అలివేలు తదితరులు పాల్గొన్నారు.



సీతాఫలమండి, మేజర్ న్యూస్: ఇఫ్తార్ విందులో పాల్గొన్న కాంగ్రెస్ నేత ఆదం సంతోష్ కుమార్.

## ప్రమాదకర విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌ను మరో చోటుకు మార్చండి : కార్పొరేటర్ సునీత యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : జనవాసాల మధ్య ప్రమాదక రం గా మారిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ను వెంటనే అక్కడి నుంచి తొలగించి మరో స్థానంలో ఏర్పాటు చేయాలని గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్, సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం ఆమె ఉత్తమ్ నగర్ లో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులు ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫా ర్మర్ సమస్యను ఆమె దృష్టికి తీసుకుని వచ్చారు. గత కొంత కాలంగా ఈ విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ద్వారా షార్ట్ సర్క్యూట్ అవుతుందని భయాందోళన వ్యక్తం చేశారు.దీనిని మరో చోట ఏర్పాటు చేయించాలని వారు కోరారు. దీనికి వెంటనే స్పందిం చిన కార్పొరేటర్, ఆ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను పక్కకు జరపా లని విద్యుత్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మేకల రాముయాదవ్, బైరు అనిల్, నర్సింగ్ రావు , మర్రి శీను, నందు, కాలనీవాసులు రాఘవేంద్ర రావు తదితరులు పాల్గొన్నారు

## కంటోన్మెంట్ బోర్డు మెంబర్ బానుక నర్మదా మల్లికార్జున్ ప్రమాణ స్వీకారంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన మహాకాళి బీజేపీ నాయకులు కనకట్ల హరి





సీతాఫలమండి, మేజర్ న్యూస్: నూతనంగా ఎన్నికైన కంటోన్మెంట్ బోర్డ్ మెంబర్ భానుక నర్మదా మల్లికార్జున్ ప్రమాణ స్వీకారంలో పాల్గొని వారికి శాలువాతో సన్మానించిన మహంకాళి బీజేపీ ఉపాధ్యక్షులు కనకట్ల హరి. అదేవిధంగా మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు బీజేపీ సీనియర్ నాయకులు ఈటెల రాజేందర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు అంబాల రాజేశ్వర్ రావు, సురేష్ కుమార్ తదితర సీనియర్ బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ ధర్మపీఠం స్వర్ణోత్సవాలు ప్రముఖులకు సత్కారం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవిశ్విబ్రాహ్మణ, విశ్వకర్మ ధర్మపీఠం తెలంగాణ రాష్ట్రం తెలుగు విశ్వ విద్యాలయం పబ్లిక్‌గార్డెన్స్‌లో ధర్మ పీఠం స్వర్ణోత్సవాలు ఘనంగా జరిగాయి. విశ్వకర్మ భగవానుని వేదాలలో విశ్వకర్మ చే ఉద్భవించిన విశ్వబ్రాహ్మణులు ఆచరించవలసిన ఆచారముల మీద ధర్మ పీట అభివృద్ధి కోసం చేయాల్సిన కృషి, వేద పండిత సాహిత్య, భారతీయ సనాతన ధర్మము, సంస్కృతులు, శిల్పాకళా వైభవములు తదితర అంశాలపై ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వక్తలు తమ సందేశాలను అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలతో పాటు ఇతర రాష్ట్రాల నుండి కూడా విశ్వకర్మలు మేధావులు, యువత, మహిళలు, కవులు, పండితులు, సాహతీ వేత్తలు,పురోహితులు, రాజకీయ నాయకులు పాల్గొని జాతి గొప్ప తనాన్ని వివరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ప్రముఖులను సత్కరించారు. అందులో భాగంగా అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం ను నిర్వాహకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. సమావేశంలో లాల్‌కోట వెంకటాచారి, పులిగిల్ల శ్రీనివాసచారి, గౌరీ శంకరాచారి పాల్గొన్నారు.

## ఎస్సి వర్గీకరణ అంటేనే అంబేద్కర్ వాదం పైన దాడి : డా. పబ్బతి శ్రీకృష్ణ. మాల మహానాడు జాతీయ అధ్యక్షులు



సైఫాబాద్, మేజర్ న్యూస్ : వర్గీకరణ అంటేనే, డా. బి. ఆర్. అంబెద్కర్ రాజ్యాంగం పై దాడి అని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు, డా. పబ్బతి శ్రీకృష్ణ ఆందోళన వ్యక్తం చేశారు. ట్యాంక్ బండ్ లోని డా. బి ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన మాట్లాడుతూ... ప్రాంతాలలో, జిల్లా లలో, మండలాల్లో ఎస్సి జనాభా ప్రకారం వ్యత్యాసం తగ్గించే ప్రయత్నం లో భాగంగా ఉన్న ఆర్టికల్ 371,%ణ% తో వర్గీకరణ చేయవచ్చు అని కొంతమంది వామపక్ష భావజాలం కలిగిన వ్యక్తులు మాట్లాడటం అత్యంత బాధాకరమని, గ్రామం లోని ఎస్సి కులాలు, అందులో విద్య ఉద్యోగం పొందిన వాళ్ళు మరో గ్రామం లోఉండరని, ఉద్యోగం వచ్చిన ఇంట్లో నే మరొకరు ఉద్యోగాలు పొందటం కూడా జరిగిందని, ఇదంతా ప్రభుత్వం సాంఘిక సంక్షేమ హాస్టల్ లో కొద్దో గొప్పో చదివిన ఎస్సి కుటుంబాలు నేటికీ మెరుగైన జీవితం గడుపుతున్న సంగతి మనకు తెలుసని గుర్తు చేసారు. ఓపెన్ కేటగిరి లో 60 శాతం మంది లేదా ఆయా కుటుంబాలు నేటికీ అగ్ర స్థాయి అధికారులుగా ఏదిగారని, వాళ్ళు ఏనాడూ కుల వివక్ష, అంటరానితనం అనుభవించలేదని, వర్గీకరణ కు అనుకూలంగా మాట్లాడుతున్న వ్యక్తులు ఈ అంశాలు లెక్కలోకి తీసుకోరన్నారు. ఒక్కో రాష్ట్రంలో ఒక్కో కులం ఎస్సి,ఎస్టీ జాబితా లో ఉందని ఉదహరించారు. ఉదాహరణ కు ఇక్కడ బోయలు, వాల్మీకీ కులాలు, పంజాబ్ లో ఎస్సి లుగా కొనసాగుతుండగా, తెలుగు రాష్ట్రాల్లోని చాకలి సామాజిక వర్గం మిగతా రాష్ట్రాల్లో ఎస్సి లు గా కొనసాగుతున్నారని, ఇక్కడి లంబాడి లు ఎస్టీ లుగా కొనసాగుతుండగా, మిగతా ప్రాంతాల్లో రాష్టాల్లో అగ్రకులాలుగా చేలామనిలో ఉన్నారని పబ్బతి గుర్తు చేశారు.ఇవన్నీ తెలిసీ, ఏ ఆధారంగా ఎస్సి లను విభజన చేస్తారో తెలియచేయాలన్నారు. గతం లో రాష్ట్ర పతి కి గల ప్రత్యేక హక్కు ను తమ ఓట్ల కోసం తెచ్చిన ఎస్సి వర్గీకరణ చెల్లదని, అన్ని కులాల్లో తారతమ్యాలు ఉన్నట్టు, ఎస్సి కులాల్లో కూడా ఉన్నాయని అందుకే ఆయా కులాల పైన ప్రత్యేక శ్రద్ధ చూపించి ప్రత్యేక విద్య ను వసతులు కల్పించి, వాళ్ళు మిగతా ఎస్సి కులాలతో సమానం గా విద్య అందించాలని 2004లో నే సుప్రీం కోర్టు ఉమ్మడి తెలుగు రాష్ట్ర పాలకులకు ఆదేశాల జారీ చేసిందని మరోమారు గుర్తు చేసారు. అత్యంత శాస్త్రియమైన పరిష్కారం వదిలేసి అగ్రకుల పార్టీలు మళ్ళీ మళ్ళీ ఈ వర్గీకరణ అంశాలు తెరమీదకు తేవడంలోకేంద్ర ప్రభుత్వం ప్రధాన ఉద్దేశం ఎస్సి రిజర్వేషన్లు ఇట్టివేయడానికే అని ప్రజలకు అర్థం అవుతుందన్నారు. దేశం లో ని దాదాపు అన్ని ప్రభుత్వ రంగాలను బీజేపీ ప్రైవేట్ శక్తులకు అమ్మేసిన తరువాత వర్గీకరణ చేస్తే తిరిగి లాభం వచ్చేది ఇంతకుముందు ఎదిగిన ఎస్సి కుటుంబాలకు మాత్రమే ఉపయోగం. అందులో మాదిగలు మాలలు మాత్రమే లాభాలు పొందుతారు. ఎందుకంటె ఈ రెండు కులాలు మిగతా చిన్న సంఖ్యలో ఉన్న కులాల్లో చదువు లేదు కాబట్టి వర్గీకరణ ద్వారా అత్యంత ఎక్కువ లాభాలు పొందిన కుటుంబాలు మొదటి తరం చదువుకున్న మాదిగలు మాత్రమే. కాదని ఏ ఒక్క రాజకీయ పార్టీ చెప్పగలదా అని శ్రీకృష్ణ సవాల్ విసిరారు. ఇప్పుడు కూడా మిగతా అత్యంత తక్కువ జనాభా కలిగిన చదువు లేదు కాబట్టి వాళ్ళు రిజర్వేషన్స్ పొందే అవకాశం లేదు. అందుకే మందకృష్ణ చాలా స్పష్టంగా మాదిగలకు 11శాతం రిజర్వేషన్స్ అడుగుతున్నారు. ఇది తెలిసి కూడా కొంతమంది వర్గీకరణ కు సపోర్ట్ చేయడమంటే మొత్తం బీజేపీ నేర్పిన పాఠాలు పడినట్లే అవుతుంది. కనుక ఎట్టి పరిస్థితి లో ఎస్సి వర్గీకరణ చేయడానికి వీలు లేదని మాల మహానాడు అభిప్రాయం వ్యక్తం. చేస్తున్నదని, పదవులు డబ్బులు కోసం ఎస్సి లను ముక్కలు చేస్తున్నప్పుడు మాలలు నోరుమూసుకుని ఉండవద్దని పబ్బతి విజ్ఞప్తి చేసారు.

# ఛాయా చిత్రకళలో వాస్తవాన్వేషణ

## గీతంలో ఫోటోగ్రఫీపై ఆతిథ్య ఉపన్యాసం చేసిన ఐఐటీ ప్రొఫెసర్ డాక్టర్ దీపక్ జాన్



హైదరాబాద్ ,మేజర్ న్యూస్ ప్రతినిధి: 'ఒక చిత్రం వెయ్యి పదాలకు సమానం అనేది నానుడి. దానిని మరింత విస్తృఎతపరుస్తూ, ఛాయాచిత్రకళ లో నిజాన్ని వెతుక్కుంటూ..అనే శీర్షికన, ఐఐటీ హైదరాబాదుకు చెందిన డాక్టర్ దీపక్ జాన్ మాథ్యూ బుధవారం గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయం ,హైదరాబాదులో ఆతిథ్య ఉపన్యాసం చేశారు. ఛాయాచిత్రకళపై లోతైన అవగాహనను ఏర్పరచేలా సాగిన ఈ కార్యక్రమం లో, ఫోటోగ్రఫీలో వాస్తవికత యొక్క అర్థం, దాని చారిత్రక పరిణామం, ప్రామాణికత, ఫోటోగ్రఫీ, పెయింటింగ్ మధ్య దీర్ఘకాలిక పరస్పర చర్యను ఆయన వివరించారు. శతాబ్దాలుగా ఫోటోగ్రఫీ ఎలా మారిపోయిందో డాక్టర్ మాథ్యూ అన్వేషించారు.వాస్తవికత యొక్క అవగాహన లను రూపొందించి, వాటిని పునర్నిర్వచించారు. ఎంతో ఆకర్షణీయంగా, ఆకట్టుకునేలా సాగిన ఈ కార్యక్రమం వివిధ విభాగాల నుంచి వచ్చిన విభిన్న ప్రేక్షకుల కరతాళ ధ్వనులతో ప్రతి ధ్వనించింది. దృఎశ్య కథ చెప్పే కళ, విజ్ఞాన శాస్త్రంపై తాజా దృఎక్పథాలను మాథ్యూ వివరించారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్)లోని మీడియా స్టడీస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి, అసోసియేషన్ ఆఫ్ డిజైనర్స్ ఇండియా, ఐఐటీ హైదరాబాదులు సహకారం అందజేశాయి.కుండల తయారీపై అవగాహన: జీఎస్హెచ్ఎస్ లోని లలిత, ప్రదర్శన కళల విభాగం



కుండల తయారీపై అత్యంత ఆకర్షణీయమైన ఒకరోజు కార్యశాలను నిర్వహించింది. ఇందులో పాల్గొన్న వారికి,మట్టితో పనిచేయడం వల్ల కలిగే సృఎజనాత్మక,చికిత్సా ప్రయోజనాలను తెలియజేసేలా సాగింది. కుండలు మానసిక దృఎష్టి, ఏకాగ్రతను



ఎలా పెంచుతాయో, సృఎజనాత్మక ప్రక్రియకు మించి రోజువారీ జీవితంలోకి విస్తరించే ప్రశాంతతను, సద్బుద్ధిని ఎలా పెంపొందిస్తాయో ఈ కార్యశాలలో అవగతం చేశారు. చికిత్సా లక్షణాలకు ప్రసిద్ధి చెందిన కుండలు చేతులను బలపరుస్తాయని, ఒత్తిడిని తగ్గిస్తాయని, మొత్తం మీద స్వాంతనను ఇస్తాయని నిర్వాహకులు వివరించారు. బంకమట్టిని అచ్చువేసే స్పర్శ అనుభవం, ఆందోళన తగ్గించడానికి సహాయ పడడమే గాక, కొంత ఉపశమనం ఇవ్వడంతో పాటు మానసిక, శారీరక చురుకుద నాన్ని పెంచుతుందన్నారు.ఈ కార్యక్రమంలో గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, జీఎస్ హెచ్ఎస్ డైరెక్టర్ ప్రొఫెసర్ సన్నీ జోస్, కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ వై.లలితా సింధూరి, కోర్సు సమన్వయకర్త డాక్టర్ ఆదిశేషయ్య సాడే తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర కాలనీలో పర్యటించిన కటికరెడ్డి అరవింద్‌రెడ్డి

- సమస్యలు వివరించిన కాలనీ వాసులు
- ఎమ్మెల్యే సహకారంతో సమస్యలు పరిష్కరిస్తానన్న అరవింద్‌రెడ్డి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రె డ్డినగర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి బుధవారం కాలోనీలో పర్యటించారు. వెంకటేశ్వర కాలనీ, జక్కిడినగర కాలనీ మధ్య ఉన్న సరిహద్దు సమస్య, డ్రైనేజీ పూర్తయిన వీధుల్లో సిసి రోడ్లు, పార్క్‌లో బోరు బావి కావాలని కాలనీ వాసులు అరవింద్‌రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలు తెలుసుకున్న అరవింద్‌రెడ్డి, అభివృద్ధి ప్రధాత ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి సహకారంతో కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేసే సుదీరన్న ద్వారానే కాలనీలు అభివృద్ధి చెందుతున్నాయని, అభివృద్ధి సాధిస్తాయని ఈ సందర్భంగా అరవింద్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ డివిజన్ ఉపాధ్యక్షులు గౌరిశెట్టి మనోజ్‌కుమార్, వెంకటేశ్వర కాలనీ అధ్యక్షులు పి. కృష్ణ, సెక్రటరీ లక్ష్మణ్, కాలనీ వైస్ ప్రసిడెంట్ రాజుగౌడ్, ట్రెజరర్ బొమ్మరాజు శ్రీను, సహాయ కార్యదర్శి జీకె రాజ్, ఆర్గనైజింగ్



సెక్రటరీ యాస మహేష్, సిపియం నాయకులు నరసింహ, పాపిరెడ్డి కాలనీ అధ్యక్షులు శ్రీ శైలం, కాలనీ వాసులు, కమిటి పెద్దలు పాల్గొన్నారు.


# థాయ్ లాండ్ దేశానికి చెందిన విద్యాసంస్థలో విజెఐఎం పరస్పర సహకార ఒప్పందం






నిజాంపేట్ మేజర్ న్యూస్ : థాయిలాండ్ దేశానికి చెందిన విద్యాసంస్థ ఏషియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీతో విజ్ఞాన జ్యోతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ మంగళవారం పరస్పర సహకార ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ద్వారా ఇరు కళాశాలలకు చెందిన విద్యార్థులకు నూతన ఆవిష్కరణలు, బోధనాపద్ధతులను తెలుసుకునే అవకా శముందని కళాశాల వర్గాలు తెలిపాయి. డైరెక్టర్ విజేఐఎం డా. భరత్ భూషణ్సింగ్, డా.రవినాథ్, ఏషియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సభ్యులు డా. నితిన్ కె. త్రిపాఠి, ఎం.రణధీర్రెడ్డి మధ్య ఒక అవగాహన ఒప్పందం కుదిరింది. అనంతరం లెటర్ ఆఫ్ అగ్రిమెంట్స్ పై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా భరత్ భూషణ్ సింగ్ మాట్లాడుతూ ఈ అవకాశం ద్వారా విద్యార్థులు కొత్త విషయాలు తెలుసుకొని తమలోని ప్రతిభను మెరుగుపచుకునే అవకాశముందని తెలిపారు. ప్రపంచ దేశాలకు చెందిన విద్యావేత్తలు, వ్యాపార వేత్తలను కలవడం, అక్కడ అభివృఎద్ధి పథకాలు, వాటి నిర్వహణపై అధ్యయనం చేసే అవకాశ ముం దన్నారు. ఈ కార్యక్రమం ద్వారా అధ్యాపకులు, విద్యార్థులు రెండు దేశాలకు చెందిన విద్యాబోధన మరెన్నో విషయాలు తెలుసుకునే అవకాశం ఉం దన్నారు. ఈ ప్రోగ్రాం విద్యార్థుల అభివృఎద్ధికి దోహదపడుతుందని తెలిపారు. రెండు వారాల పాటు నిర్వహించిన ఈ ప్రోగ్రాంలో బిజెఐఎంకు చెందిన 238 మంది విద్యార్థులు పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ లుగా కళాశాల అధ్యాపకులు డా.రవినాథ్, డా. నిహారిక, డా. హరిప్రియ, డా.పద్మజ, డా. అమర్నాథ్ రెడ్డి, డా.శ్రీనివాసరావులు వ్యవహరించారు. విజెఐఎంకి చెందిన డా. రాకేష్ పాత్ర తెలువుతూ ఇటువంటి ప్రోగ్రాంలు విద్యార్థులకు అంతర్జాతీయ విద్యాభో ధనా పద్దతులు తెలుసుకునే అవకాశముందని అన్నారు.

# సీఎంకు రుణపడి ఉంటాం!-వసంతదేవి



ముషీరాబాద్/రవీంద్రభారతి, మేజర్ న్యూస్ః రవీంద్రభారతిలో జూనియర్ లెక్చరర్స్‌కు సీఎం రేవంత్‌రెడ్డి నియామ కపత్రాలు అందించారు. జూనియర్ లెక్చ రర్‌గా ఉద్యోగంసాధించిన వై.వసంతదేవి ఎంతో సంతోషం వ్యక్తం చేసారు. సీఎం రేవంత్‌రెడ్డికి తాము రుణపడి ఉంటామని ఆమె హర్షం వ్యక్తం చేసారు. మహబూబ్‌నగర్ జిల్లా దివిటపల్లి తమ గ్రామమన్నారు. ఎమ్మెస్సీ(మ్యాథ్స్)బీఈడీ పూర్తిచేసింది వసంతదేవి(తండ్రి : బాలస్వామి). 2019-2021 లో పాలమూరు యూనివర్సిటీ గోల్డ్‌మెడల్ సాధించిన్నట్లు వసంతదేవి పేర్కొన్నారు. టీఎస్ సెట్ 2023లో క్వాలిఫై అయి జూనియర్ లెక్చరర్స్ మ్యాథ్స్ పోస్ట్ సాధించడం పట్ల వసంతదేవి హర్షం వ్యక్తం చేసారు. ఉద్యోగ నియామక పత్రాలు అందుకునేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగం సాధించిన అభ్యర్థులు కుటుంబసమేతంగా హాజరయ్యారు. తమ పేరెంట్స్, కుటుంబసభ్యులతో హాజరయ్యారు.రవీంద్రభారతిలో సందడి వాతావరణం నెలకొంది. ఎటూ చూసిన ఉద్యోగం సాధించామన్న విజయహాసం యువతీయువకుల మోములో కన్పించింది.పేరెంట్స్‌తో, స్నేహితులతో సెల్ఫీలు దిగుతూ ప్రాంగణమంతా పండుగ వాతావరణం కన్పించింది.

# బిఎన్‌రెడ్డినగర్‌లో ప్లంబర్స్ డే వేడుకలు

## పాల్గొన్న ఎమ్మెల్యే దేవిరెడ్డి, బిఆర్ఎస్ అద్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి కార్మికులకు లేబర్ కార్డుల పంపిణీ



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని వైదేహినగర్‌లో మంగళవారం ప్లంబర్ డే వేడుకల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ బి.ఆర్.ఎస్ అద్యక్షులు కటికుఎడ్డి అరవింద్‌రెడ్డిలు హాజరై కార్మికులకు లేబర్ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజల మధ్యలో ఉంటు పని చేస్తున్నానని, కార్మికులకు ఎల్లపుడు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ప్లంబర్స్ డే సందర్భంగా ప్రతి సంవత్సరం కార్మికులు ఐక్యమత్యంతో ఉంటు వేడుకలు జరుపుకోవడం సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాధవరం నర్సింహ్మారావు, అనిల్‌కుమార్, ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్, రవి ముదిరాజ్, మునగాల రాఘవేంద్రరావు, గౌరిశెట్టి మనోజ్‌కుమార్, శ్రీ శైలం, రాజుగౌడ్, కళ్యాణ్, ప్లంబర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రసాద్, ఉపాధ్యక్షులు శీనప్ప, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



రవీందభ్రారతి లో ఉద్యోగ నియామాక పత్రాలు అందుకున్న యువత : ముషీరాబాద్ / **రవీందభ్రారతి మేజర్ న్యూస్**

# చెరువుల వద్ద సమస్యలను పరిష్కరించాలి : కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఒకే ప్రాంతంలో ఉన్న చెరువుల వద్ద నెలకున్న సమస్యలను హెచ్ఎండిఏ, వాటర్ వర్క్స్ అధికారులు సమన్వయంతో పరిష్కరించాలని మల్కాజి గిరి కార్పొరేటర్ శ్రవణ్ కోరారు. ఈ మేరకు బుధవారం ఆయన,జిహెచ్ఎంసి కమీషనర్ ఇల్లంభర్తీని కలిసి దీని పై వినతిపత్రం సమ ర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..ఒకే ప్రాంతంలోని చెరువు లలో కొన్ని హెచ్ఎండిఏ, మరి కొన్ని జిహెచ్ ఎంసి లో ఉండటం వల్ల భాగ్యనగరంలో చెరువులలో సమస్యలు పెరుగుతున్నాయని తెలిపారు. సమస్యలు చెప్పుకుందామంటే హెచ్ఎండిఏ కార్యాలయంలో కనీసం ప్రజా వాణి కార్యక్రమం ఏర్పాటు చేయడం లేదని, అధికారులు అందుబాటులో ఉండట్లేదని, చెరువుల సమస్యలను అధికారులు గాలికి వదిలేసారని ఆయన వాపోయారు.చెరువు లలో గుర్రపు డెక్క తీసివేత,లైట్స్, స్వీపింగ్, టాయిలెట్స్ నిర్వహణ పార్కులు తదితర పనులన్ని జిహెచ్ఎంసి చేస్తుంటే, హెచ్ఎండి ఏ మాత్రం కమర్షియల్ వ్యాపారాలకు అను మతులు ఇస్తూ దండీగా డబ్బులు దండుకుం టుందన్నారు. మురికి నీటి శుద్ధికరణ కోసం డైవర్షన్ పైప్ లైన్, పార్కుల మరమ్మత్తులు, విద్యుత్ దీపాలు, టాయిలెట్స్, స్వీపింగ్ ఏ పనులు చేయటం లేదని తెలిపారు.దీనిపై గ్రేటర్ కమీషనర్ చొరవ తీసుకొని,ఆయా విభాగాల అధికారులు సమన్వయంతో పని చేసేందుకు సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు.తద్వారా దోమల సమస్య, విద్యుత్ దీపాల సమస్య, టాయిలెట్స్ సమస్య తీరు తాయన్నారు. వచ్చే ఆదాయంలో భాగా న్ని జిహెచ్ఎంసి తీసుకోవాలి, పూర్తి స్థాయిలో చెరువుల నిర్వహణ బాధ్యతను జిహెచ్ఎం సి చేపట్టాలని ఆయన కోరారు. అదే విధంగా వాటర్ వర్క్స్ తో ఉన్న ఎస్క్రో (%జూా=ూాౖ%) ఒప్పందాన్ని సవరించాలని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిల్ట్ లిఫ్టింగ్ పనులు జిహెచ్ఎంసి చేపట్టాలన్నారు. ఉద్యోగుల కోసం, సభ్యుల కోసం భీమా రెన్యువల్, కార్పొరేట్ సదుపా యలు కల్పించాలని, శానిటైజేషన్ విభాగం లో కారుణ్య, రెగ్యులర్ నియామకాలను వెంటనే చేపట్టాలని కార్పొరేటర్ శ్రవణ్ కోరా రు. దీనికి స్పందించిన కమిషనర్ ఇల్లంభర్తీ మాట్లాడుతూ..త్వరలోనే వీటన్నిటి పై తగిన చర్యలు తీసుకుంటానని తెలిపారు. అర్జెన్సీ ఉన్న వద్ద అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపడతామని ఆయన హామీ ఇచ్చారు.

# ఆలయ అభివృద్ధికి దాతలు సహకరించాలి : ఈవో లావణ్య



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం మాజీ ధర్మకర్త బబ్బురి ఆనంద్ కుమార్ గౌడ్ స్వర్గీయ డాక్టర్ కంచనపల్లి రవీందర్ రాజు జ్ఞాపకార్థం మూడు లక్షల వ్యయంతో స్టే ఇన్ లెస్ స్టీల్ ప్రధాన గేటును ఆలయ ఈవో లావణ్య సమక్షంలో బుధవారం ఆలయానికి అంకితం చేశారు. ఈ సందర్భంగా ఈవో లావణ్య మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలోని అతి పెద్ద పుణ్యక్షేత్రమైన హనుమాన్ దేవస్థానం అభివృద్ధికి సహాయ సహకార అందిస్తున్న దాతలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.దేవాలయం అభివృద్ధికి అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు ఈ యొక్క కార్య క్రమంలో.. కర్బన్ఘాట్ దేవాలయం మాజీ ధర్మకర్త బేర బాలకిషన్,ఎన్టీఆర్ నగర్ కిల మైసమ్మ దేవాలయం మాజీ చైర్మన్ శ్రీధర్ గౌడ్, కందికంటి శ్రీధర్ గౌడ్ ,కంది కంటి విశాల్ గౌడ్ ,భాగ్మార్ సత్యనారాయణ గౌడ్, ఆలయ అర్చకులు ,సిబ్బంది, సీనియర్ అసిస్టెంట్ వెంకటయ్య ,వేణుగోపాల్ పాల్గొన్నారు.

# గీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవి కుమార్‌ను పరామర్శించిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**- తెలంగాణ భవన్ లో ప్రమాదవశాత్తు జారిపడడంతో విరిగిన కాలు**

ఎల్బీనగర్ ,మేజర్ న్యూస్ :బిఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు , తెలంగాణ కల్లు గీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవి కుమార్ తెలంగాణ భవన్ లో మంగళవారం ప్రమాదవశాత్తు జారీ పడడంతో కాలు కు తీవ్ర గాయమై విరిగింది. హుటాహుటిన ఆసుపత్రికి తరలించి వైద్యులు చికిత్స అందించారు. గాయపడిన పల్లె రవికుమార్ ను ఎల్బీనగర్ లోని ఆయన నివాసంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు , ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పరామర్శించారు. వారితో కాసేపు ముచ్చటించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. వీరితో పాటు ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి , విత్రీ న్యూస్ ఛానల్ , విశ్వంభర దిన పత్రిక చైర్మన్ డా. కాచం సత్యనారాయణ , బిఆర్ ఎస్ రాష్ట్ర నాయకురాలు కాచం సుష్మ , హైద్రాబాద్ జిల్లా శిశు మహిళా సంక్షేమ శాఖ మాజీ జిల్లా ఆర్గనైజర్ సుశీల రెడ్డి, మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, బొల్ల శివ శంకర్ నేత , మాజీ కార్పొరేటర్లు జిట్టా



రాజ్ శేఖర్ రెడ్డి, జివి సాగర్ రెడ్డి, కొప్పుల విఠల్ రెడ్డి, పలువురు నాయకులు ఆడాల రమేష్, లోకసాని కొండల్ రెడ్డి, మాధవరం నర్సింగ రావు, బోయపల్లి రమేష్ గౌడ్, రామ్ కోటి , కూర రమేష్, పార్వతి గౌడ్ , నిర్మల పాల్గొన్నారు.

# ప్రేమ అవసరం...




ముషీరాబాద్/ రవీంద్రభారతి మేజర్ న్యూస్ : రవీంద్ర భారతిలో ఆ తరం రచయిత్రుల జీవన ప్రస్థానం గురించి ఈ తరం రచయిత్రి గా పత్ర సమర్పణ చేసిన డా. అన్నందాస్ జ్యోతి రవీంద్ర భారతిలో భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యం తో అక్షారాయాన్ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఆ తరం రచయిత్రుల జీవన ప్రస్థానం గురించి డా. అన్నందాస్ జ్యోతి రేవతి దేవి రాసిన కవితా సంపుటి శిలాలోలిత లోని కవితల నుద్దేశించి మాట్లాడారు. రేవతి దేవి "దూరం"కవిత లో మనుషుల మధ్య ప్రేమ, ఆత్మీయత లేక సరైన అవగాహన లేక ఎలాంటి దూరం పెరిగిందో అదీ ఇప్పటి తరానికి అవగతం అయేలా చెప్పారు. పక్క పక్కనే ఉన్నా ఎవరి గొప్పలు వారు (డబ్బు,అధికారం,ఉద్యోగం) గురించినవే మాట్లాడుతున్నారని, అదీ ఆత్మీయతల మధ్య ఒక అడ్డుగోడ గా తయారైందని 1979 వ సంవత్సరంలో దూరం కవిత ద్వారా చెప్పారని అందులో నిజ జీవితానికి చాలా దగ్గరగా ఉందని మాట్లాడారు.

# రానున్న యుగం మహిళలదే

- అన్ని రంగాలలో మహిళలు రాణించాలి
- జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు అనిత
- మేకల కీర్తి హర్ష కిరణ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ నియోజకవర్గం సీతాఫలమండి డివిజన్ మధురా నగర్ బీజేపీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం కంటెస్టెడ్ కార్పొరేటర్ మేకల కీర్తి హర్ష కిరణ్ ఆధ్వర్యంలో మహిళలు పెద్ద ఎత్తున ఎంతో వైభవంగా ఆట పాటలతో మహిళా దినోత్సవం నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు అనిత, రాష్ట్ర పార్టీ నాయకురాలు




లక్ష్మి పద్మజ హాజరై వివిధ ఆటల పోటీలలో విజేతలైన మహిళలకు బహుమతులు అందజేశారు మరియు జి.హెచ్.ఎం.సి. పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. ఈ సందర్భంగా అనిత మేకల కీర్తి హర్ష కిరణ్ మాట్లాడుతూ మహిళలు లేనిదే ఈ లోకం లేదని ఈ సృష్టికి మూల ఆది దేవత అయిన మహిళా మాతృ మూర్తులే అని తెలిపారు. అనంతరం ఆటపాటల పోటీలు నిర్వహించారు. పోటీలో గెలిచిన వారికి సంఘ సేవకుడు సత్యనారాయణ, రాష్ట్ర నాయకురాలు లక్ష్మి పద్మజ అనూష బహుమతులు అందజేశారు. ఈ కార్యక్ర మంలో మహంకాళి జిల్లా మహిళా అధ్యక్షురాలు అనిత, అధికార ప్రతినిధి లక్ష్మి పద్మజ, కంటెస్టెడ్ కార్పొరేటర్ మేకల కీర్తి హర్ష కిరణ్, అనూష, నాగ మల్లీశ్వరి, సరోజ మంజుల, ప్రేమలత, విజయలక్ష్మి, శ్రావణి, మౌనిక మేరీ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అడిగిన వెంటనే ఆలయ అభివృద్ధికి దాతల సహకారం అభినందనీయం- ఈవో లావణ్య



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :కర్మన్ ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధిలో భాగంగా దాతల సహకారముతో బుధవారం రెండు పనులకు శ్రీకారం చుట్టారు. దాతలు జాలె నర్సింహా రెడ్డి ప్రేమలత వారి తల్లిదండ్రులు స్వర్గీయ జాలె వెంకట్ రెడ్డి, శ్రీమతి ఆణ్డాలమ్మ జ్ఞాపకార్థం వంటశాల ప్రాంగణములో రఫ్ గ్రానైట్ ఏర్పాటు మరియు దాతలు స్వర్గీయ డా. కంచనాపల్లి రవీందర్ రాజు జ్ఞాపకార్థం డి. ప్రకాష్ రెడ్డి, బబ్బూరి ఆనంద్ కుమార్ గౌడ్ ద్వారా రాజ గోపురం ముందర గ్రిల్స్ ను ఆలయ ఈవో లావణ్య సమక్షంలో ఆలయానికి అంకితం చేశారు. ఈ సందర్భంగా ఆలయము తరపున ఆలయ కార్యనిర్వహణాధికారి శయన్. లావణ్య దాతలకు వేద పండితులచే ఆశీర్వచనము, శ్రీ స్వామి వారి శేష వస్త్రములు, ప్రసాదములు అందించి వారికి ధన్యవాదంలు తెలిపినారు. ఆలయములో అభివృద్ధి పనులు చేపట్టు విషయమున ఆలయ అధికారులు కొరినదే తడవుగా ఆర్థిక సహకారము అందించుటకు ముందుకు రావడం, అభివృద్ధి పనులలో భాగస్వామ్యం కావడం చాలా ఆనందకరమైన విషయమని ఆమె పేర్కొన్నారు.ఇదే విధంగా ఆలయములో అన్నదాన సత్రము నిర్మాణమునకు కూడా దాతలు ముందుకు వచ్చి భక్తులకు సౌకర్యవంతముగా అన్నదానములు నిర్వహించుటకు సహకారము అందించాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 'చారిత్రక చిత్ర వైభవం' పుస్తకావిష్కరణ..

ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : శ్రీవైట్ల కిషోర్ కుమార్(ఆచంట) రచించిన 'చారిత్రక చిత్ర వైభవం' గ్రంథావిష్కరణ రవీంద్రభారతిలో వైభవంగా జరిగింది. ప్రముఖ సినీనటి ప్రభ ఈ పుస్తకాన్ని ఆవిష్కరించారు. 'సాంస్కృతిక బంధు' సారిపల్లి కొండలరావు(డా.అక్కినేని నాగేశ్వరరావు నాటక కళాపరిషత్ అధ్యక్షులు), రేలంగి నరసింహారావు(ప్రముఖ సినీ దర్శకులు), బుర్రా సాయిమాధవ్ (ప్రముఖ సినీ దర్శకులు), యు.సుబ్బరాయశర్మ( ప్రముఖ సినీ నటులు) అతిథులుగా హాజరయ్యారు.ఎస్వి రామరావు (సినీ విజ్ఞాన విశారద),మాణికేశ్వరిదంపతులు(కృతి స్వీకర్తలు) -పాల్గొన్నారు. చారిత్రక చిత్రగీతాలను ప్రముఖ గాయని సురేఖామూర్తి, గాయకుడు బాల కామేశ్వరరావు




మధురంగా ఆలపించారు. ఈ వేడుకను యువకళావాహిని అధ్యక్షులు లంక ల క్ష్మీనారాయణ సమన్వయం చేసారు. ఉమారాణి పాల్గొంది.

# సామాజిక సేవకులు, యోగా గురువు అల్లాడి పరమేశ్వర్‌కు డాక్టరేట్ ప్రదానం

## ప్రతిష్టాత్మక డాక్టరేట్ అందజేసి సత్కరించిన గ్లోబల్ అచీవర్స్ కౌన్సిల్

## డాక్టరేట్ పురస్కారంతో బాధ్యత పెరిగింది - ఆరోగ్య సమాజం నిర్మాణంలో భాగస్వామినవుతా : యోగా గురువు అల్లాడి పరమేశ్వర్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃసమాజ హితం కోరుతు సామాజిక సేవా కార్యక్రమాలలో భాగంగా తన వంతు భాధ్యతగా యోగా శిక్షణ అందజేస్తున్న విశ్వ జ్యోతి యోగా గురువు వాసవీయన్, సామాజిక సేవకులు అల్లాడి పరమేశ్వర్ కు ప్రతిష్టాత్మకమైన డాక్టరేట్ అవార్డు దక్కింది. సామాజిక సేవా కార్యక్రమాలలో భాగంగా తన వంతుగా గత కొన్ని సంవత్సరాలుగా కాలనీలలో కాలనీల వాసులకు ఉచితంగా యోగా శిక్షణ ఇస్తు తన వంతుగా నిస్వార్ధ సేవలు అందిస్తున్న యోగా గురువు, వాసవీయన్ అల్లాడి పరమేశ్వర్ సేవలను గుర్తించిన సౌత్ వెస్టర్ణ్‌అమెరికన్ యూనివర్శిటీ నేతృత్వంలోని గ్లోబల్ అచీవర్స్ కౌన్సిల్ వారు డాక్టరేట్ ఇన్ యోగా థెరపి పురస్కారంను అందజేసి సత్కరించారు. గోవాలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో గ్లోబల్ అచీవర్స్ కౌన్సిల్ వారు సమాజ హితం కోసం పని చేసే ప్రముఖులను గుర్తించి డాక్టరేట్ అందజేయడంతో పాటు ఘనంగా సత్కరించారు. అందులో భాగంగా గ్లోబల్ అచీవ ర్స్ కౌన్సిల్ చైర్మన్ ఆర్. సెల్వమ్, రిటైర్డ్ జడ్జి జె. హరిదోస్, ప్రముఖ రాజకీయనాయకులు అశోక్ ఎమ్ నెటె, ఎఐఎసి సౌత్ డిల్లీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బాలివుడ్ నటుడు అభిషేక్ బచ్చన్, మినిస్ట్రీ ఆఫ్ టెక్స్‌టైల్స్ పార్మర్ డైరెక్టర్ నేతా శ్రీనివాస్, సత్యార్ధ్ గ్రూప్ ఆఫ్ ఇండియా ప్రసిడెంట్ ఆర్య రత్న డా. సౌరభ్ ఆర్య, డిఆర్‌డిఓ డెహ్రాడూన్ మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్ టెక్నికల్ ఆపీసర్ జగదీష్ కుమార్, డిల్లీ మైనార్టీస్ కమీషన్ ఆఫ్ గవర్నమెంట్ మెంబర్ మిలింద్ దహివాలే, ప్రవాసీ పెన్షన్ హోల్డర్స్ అసోసియేషన్ ప్రసిడెంట్ ప్రవాసీ బిందు డా. ఎస్ ఆహ్మద్, ఆల్ ద బెస్ట్ అకాడమీ హైదారాబాద్ ప్రతినిధి సూర్యనారాయణన్ లు ఈ అవార్డుల కార్యక్రమంలో పాల్గొని సామాజిక సేవకులకు డాక్టరేట్ ప్రధానం చేసి గౌరవంగా సత్కరించారు. గత కొని సంవత్సరాలుగా సమాజ హితం కోసం ఆరోగ్య సమాజ నిర్మాణం కోసం కాలనీల వాసులకు, వాకర్స్‌కు యోగా లో శిక్షణ ఇస్తు ముందుకు సాగుతున్న తన సేవలను గుర్తించి డాక్టరేట్ అందజేసి గౌరవించడం సంతోషదాయకంగా ఉందని అవార్డు స్పూర్తితో మరింత ఉత్సాహంతో యోగా శిక్షణ నిస్తు ఆరోగ్య సమాజ నిర్మాణంలో భాగస్వామినవుతానని ఈ సందర్భంగా అల్లాడి పరమేశ్వర్ తెలిపారు. అవార్డు అందజేసిన కౌన్సిల్ ప్రతినిధులకు అల్లాడి కృతజ్ఞతలు తెలిపారు. సామాజిక సేవలో భాగంగా గత కొన్ని సంవత్సరాలుగా యోగా శిక్షణ ఇస్తు తన వంతు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అల్లాడి పరమేశ్వర్‌కు డాక్టరేట్ రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తు శుభాకాంక్షలు తెలిపారు.

# పండ్ల మార్కెట్‌లో పోలీస్ అవుట్ పోస్ట్ ఏర్పాటు చేయండి

## రాచకొండ పోలీస్ కమిషనర్‌కు చిలుక వినతి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃమామిడి సీజన్ దృష్ట్యా బాట సింగారం పండ్ల మార్కెట్ లో పోలీస్ ఔట్ పోస్ట్ ఏర్పాటు చేయాలని, మార్కెట్ అనుమతి లేకుండా ఇతర ప్రాంతాల్లో అమ్ముతున్న వారిపై నిఘా వేసి చర్యలు చేపట్టాలని రాచకొండ పోలీస్ కమీషనర్ సుధీర్‌బాబును గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి కోరారు. ఈ మేరకు పాలకవర్గం సభ్యులతో కలిసి ఆయన కమీషనర్‌కు వినతి పత్రం అందజేశారు. పండ్ల మార్కెట్‌లో ఈ సంవత్సరం మామిడి పండ్ల విక్రయాలు అదికంగా జరిగే అవకాశం ఉన్నందున మార్కెట్ ప్రాంతంలో పోలీస్ అవుట్‌పోస్ట్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం అధికంగా మామిడి క్రయ విక్రయాలు, నగదు లావా దేవీలు అధికంగా ఉండే అవకాశం ఉన్నందున తాత్కాలిక మార్కెట్‌లో దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నాయని అందుకు ఔట్ పోస్ట్ కావాలని చిలుక మదుసూదన్‌రెడ్డి కోరారు. ఈ మేరకు స్పందించిన కమీషనర్ తగిన ఏర్పాట్లు చూడాలని సిబ్బందికి ఆదేశాలు జారీచేశారని చైర్మన్ తెలిపారు. మార్కెట్‌కు వచ్చే దిగుమతులను తగ్గించే విధంగా కొంత మంది బ్రోకర్లతో కుమ్మక్కై బయట ప్రాంతాలలో వ్యాపారం చేస్తు అమ్ముతున్నారని



దీనివలన మార్కెట్ ఆదాయంకు గండి పడుతుందని తెలిపారు. ఇలాంటి వారిపై నిఘా పెంచి ఎస్.ఓ.టి, విజిలెన్స్ వారితో తనిఖీలు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటి వైస్‌చైర్మన్ సిహెచ్. భాస్కర్‌చారి, సభ్యులు పన్యాల జైపాల్‌రెడ్డి, మెగావత్ గణేష్ నాయక్, చెన్‌రెడ్డి రఘుపతిరెడ్డి, దోమలపల్లి అంజయ్య, జిన్నం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఘనంగా రెండవ రోజు శ్రీహరిహర క్షేత్ర అయ్యప్ప స్వామి దేవాలయము 14వ వార్షిక బ్రహ్మోత్సవాలు






కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ ;ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురం డివిజన్ డిఫెన్స్ కాలనీ నెలకొన్న శ్రీ హరి హర క్షేత్ర అయ్యప్ప స్వామి దేవాలయం వార్షిక బ్రహ్మోత్సవాలు సందర్భంగా రెండవ రోజు ఉదయం గణపతిపూజ, మంటపారాధన పూజలు, శ్రీ అయ్యప్ప స్వామి మూలమంత్ర హవనములు మరియు శ్రీ సుదర్శన హోమము కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజెపి చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి ఆలయ చైర్మన్ వంగ చంద్రారెడ్డి లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీ శ్రీ శ్రీ జగద్గురువులు శ్రీ హంపీ విరూపాక్ష విద్యారణ్య భారతి మహాసంస్థాన పరిపాలిత వారి అనుగ్రహంతో, బ్రహ్మశ్రీ కొడకండ్ల శ్రీరామశరన్ శర్మ గురుజీ (టివి.5) హిందూధర్మం జ్యోతిష్యులు, చాముండేశ్వరి గురుదత్తపీఠం వ్యవస్థాపకులు, మైసూర్ దత్తపీఠం ఆస్థాన విద్వాంసులు ఆచార్యబ్రహ్మత్వంలో, శ్రీ రమణ గురుస్వామి పర్యవేక్షణలో పూజాకార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయం డైరెక్టర్లు సద్ది సందీప్ రెడ్డి, లంకల రమేష్ రెడ్డి, లింగాల దశరథ గౌడ్, సుంకరి రమేష్ గౌడ్, పోరెడ్డి రవీందర్ రెడ్డి, విజ్జేశ్వర్ రెడ్డి, మిరియాల అంజయ్య గుప్తా, హరీ కృాఎష్ణ గుప్త, కొక్కొండ సూర్య ప్రకాష్ గుప్త, జగ్గిని శ్రీనివాస్ గుప్తా, నిర్మలేష్ గుప్తా, బొడ్ల మల్లికార్జున్ గుప్తా, నరేందర్ రెడ్డి, మణిపాల్ రెడ్డి, కేశవ్ రెడ్డి, చీర సత్యనారాయణ, ఆకుల భిక్షపతి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పోచమ్మ తల్లి అమ్మ వారికి లగ్గోని శ్రీధర్‌గౌడ్ ప్రత్యేక పూజలు

## ఆలయ అభివృద్ధికి 11,116 రూపాయల విరాళం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃవనస్థలిపురం హుడా కాలనీలోని శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి దేవాలయంలో జరిగిన ధ్వజ స్థంభ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమాలలో వనస్థలిపురం డివిజన్ బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్, గోల్డెన్ పీట్ డెవలపర్స్ మేనేజింగ్ డైరెక్టర్ లగ్గోని శ్రీధర్ గౌడ్ పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కోసం తన వ ంతుగా 11 వేల 116 రూపాయలు విరాళంగా అందజేశారు. ఆలయ అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు ఎల్లపుడు ఉంటాయని, ఆలయాల సందర్శన ద్వారా మానసిక ప్రశాంతత చేకూరుతుందని లగ్గోని పేర్కొన్నారు. ఉత్సవాలను ఘనంగా నిర్వహించిన కాలనీ సంక్షేమ సంఘం, ఆలయ కమిటి సభ్యులకు లగ్గోని శ్రీధర్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు.ఆలయ అభివృద్ధి కోసం తన వంతుగా ఆర్ధిక సహాయం అందజేసిన లగ్గోని శ్రీధర్‌గౌడ్‌ను ఆలయ, కాలనీ ప్రతినిధులు శాలువాతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్, ఆలయ కమిటి చైర్మన్ రాములు, ప్రధాన కార్యదర్శి యం. శ్రీనివాస్‌రావు, కోశాధికారి జి. వెంకటేష్, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు గాండ్ల ఆనంద్‌రాజ్, ప్రధాన కార్యదర్శి కె. సతీష్‌కుమార్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# బిఎన్‌రెడ్డినగర్ శ్రీ దేవి పోచమ్మ, శ్రీ దాసాంజనేయ స్వామి ఆలయంలో సి.సి కెమెరాల ఏర్పాటు

## ప్రారంభించిన కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, సి.ఐ శ్రీనివాస్‌రావు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని బిఎన్‌రెడ్డినగర్ ఫేజ్ - 1 సంక్షేయ సంఘం భవనం, శ్రీ దేవీ పోచమ్మ, శ్రీ దాసాంజనేయ స్వామి దేవస్థానంలో నూతనంగా సి. సి కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్థానిక కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, వనస్థలిపురం సి.ఐ శ్రీనివాస్‌రావులు హాజరై కెమెరాలను ప్రారంభించారు. అనంతరం కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి కాలనీలో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సి. సి కెమెరాల ఏర్పాటు కు కృషి చేసిన కార్పోరేటర్‌కు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. కాలనీలో ఉత్పన్నమవుతున్న సమస్యలను ఎప్పటికపుడు పరిష్కరించే విధంగా కృషి చేస్తానని ఈ కార్పోరేటర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు పురుషోత్తమ్‌రెడ్డి, శ్రీ దేవి పోచమ్మ ఆలయం చైర్మన్ ప్రదీప్‌రెడ్డి, ధన్‌రాజ్, లక్ష్మారెడ్డి, బిక్షపతి, నవీన్, రాములు, రవి, పెంటారెడ్డి, జలంధర్‌రెడ్డి, కాశిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ వారిచే మెగా లీగల్ సెమినార్ నేషనల్ బోర్డు కమిటి మెంబర్ జయంతి రవికి నేషనల్ సేవా భారత్ అవార్డ్ అండ్ బెస్ట్ ఎన్జీఓ అవార్డ్




వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ః హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ఆల్ ఇండియా వారి ఆధ్వర్యంలో వనస్థలిపురంలో మెగా లీగల్ సెమినార్ జరిగింది. ఈ కార్యక్రమంలో నేషనల్ ప్రసిడెంట్ అయ్యప్ప అరణాచల, నేషనల్ చైర్ పర్సన్ అండ్ డైరెక్టర్ రాజా చిరంజీవి, నేషనల్ చీఫ్ సెక్రటరీ అండ్ తెలంగాణ స్టేట్ ప్రసిడెంట్ విమెన్ డాక్టర్ ఎం. శ్రీ లత, నేషనల్ స్టీరింగ్ కమిటి మెంబర్ ఆశ బేగంతో పాటు తెలంగాణ స్టేట్ కమిటి సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నేషనల్ బోర్డు కమిటి మెంబర్ జయంతి రవి కి నేషనల్ సేవా భారత్ అవార్డు అండ్ బెస్ట్ ఎన్జీఓ అవార్డ్, నంది మెమొంటో అందజేశారు. ఈ సందర్భంగా జయంతి రవి మాట్లాడుతూ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ఆల్ ఇండియా సంస్థ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

# జిహెచ్ఎంసికి ప్రజలు టాక్స్ ఎందుకు కట్టాలి

## బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు భీశ్వ ఓం ప్రకాష్




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : జిహెచ్ఎంసి పరిధిలోని 150 డివిజన్లో అభివృఎద్ధి పనులు పడకేసిన నేపథ్యంలో ప్రజలు టాక్స్ లు ఎందుకు కట్టాలని బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు భీశ్వ ఓం ప్రకాష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ మేరకు తన కార్యాలయంలో మాట్లాడుతూ... ప్రజలకు సేవ చేయడంలో జిహెచ్ఎంసి, హెచ్ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి డిపార్ట్మెంట్లు పూర్తిగా విఫలమయ్యాయని అన్నారు డివిజన్లకు నిధులను విడుదల చేయకపోవడంతో ప్రజాపయోగకరమైన పనులు జరగడం లేదని ఆవేదన చెందారు. సరిపడ మేనేజర్లు, ఉద్యోగులు లేక డివిజన్లో పనులు జరగడం లేదని తెలిపారు. కార్మికులు లేక పారిశుద్ధ్యం పడకేసిందని, చెత్తను తరలించేందుకు యంత్రాలు లేక సంచులలో మోసకెళ్తున్నారని చెప్పారు. వీధి దీపాలు లేక బస్తీలలో చీకటి రాజ్యమేలుతుందని, దీంతో పలు అసాంఘిక కార్యక్రమాలు జరిగి శాంతి భద్రతలకు ముప్పు వాటిల్లుతున్నదని తెలిపారు. స్వచ్ఛమైన తాగునీటిని బస్తీలకు సరఫరా చేయడంలో జలమండలి విఫలమవుతుందని, డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేక మంచి నీటితో కలిసి న కలుషిత నీరు తాగి ప్రజలు రోగాల బారిన పడుతున్నారని వాపోయారు. జిహెచ్ఎంసి అధికారులకు సరైన ప్రణాళికలు లేక వారి మధ్య సమన్వయం కొరవడి అభివృఎద్ధి పనులు అస్తవ్యస్తమవుతున్నాయని అన్నారు. కాంట్రాక్టర్లకు బిల్లులు రాక రోడ్ల పనులు ఆగిపోవడంతో ప్రజా రవాణా అద్వానంగా మారిపోయిందని చెప్పారు. ముందు చూపులేని ఉచిత హామీల కారణంగా ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందని తెలిపారు. జిహెచ్ఎంసి నిధులను వేరే విభాగాలకు మళ్ళిస్తున్నడంతో డివిజన్లో అభివృఎద్ధి ప్రశ్నార్ధ కంగా మారిందని పేర్కొన్నారు. ప్రజలు పన్నుల రూపంలో చెల్లిస్తున్న వందల కోట్ల రూపాయలు ఎటు పోతున్నాయని ఆయన ప్రభుత్వాన్ని అడిగారు. ప్రజల అవసరాలు తీర్చడంలో ప్రభుత్వం విఫలమవుతున్న నేపథ్యంలో పన్నులు చెల్లించాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు.

# అపార్ట్మెంట్స్ సమస్యల పరిష్కారానికి కృషి: కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని ఎఫ్ సి ఐ కాలనీలోని హరిక టవర్స్ అపార్ట్మెంట్స్ అసోసియేషన్ సభ్యులు పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృఎద్ధి పనుల పై మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ.. అపార్ట్మెంట్స్ లో తలెత్తిన సమస్యలను స్వయంగా వెళ్లి పరిశీలించి అధికారుల దృఎష్టికి తీసుకువెళ్లి, ఛైర్మెన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో సమస్యలను విడతల వారిగా త్వరలోనే పరిష్కరిస్తామని అన్నారు. డ్రైనేజీ, మంజీర మంచినీటి వసతులను మెరుగుపరుస్తామని, మియాపూర్ డివిజన్లో ప్రతి కాలనీలో చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ మహిళా అధ్యక్షురాలు సుప్రజ,హరిక టవర్స్ అపార్ట్మెంట్స్ అసోసియేషన్ సభ్యులు మూర్తి , పార్ధ, శివ, నరేంద్ర, నవీన్, సాయికిరణ్,



సీతారామశాస్త్రి, చంద్రశేఖర్, నరసింహ మూర్తి, రమేష్, శ్రీకాంత్, అపార్ట్మెంట్స్ వాసులు తదితరులు పాల్గొన్నారు

# ఆర్య వైశ్య మహిళా ఫ్రెండ్స్ ఉమెన్స్ అసోసియోషన్ ఆధ్వర్యంలో ఘనంగా హెూలీ సంబురాలు





జవహర్ నగర్, మేజర్న్యూస్ః జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్లోని బాలాజీనగర్ ఆర్యవైశ్య సంఘం భవనంలో బుదవారం ఆర్య వైశ్య మహిళా ఫ్రెండ్స్ ఉమెన్స్ అసోసియోషన్ ఆధ్వర్యంలో హోలీ ఉత్సవాలను ఉత్సాహంగా జరుపుకున్నారు. అసోసియోషన్ మహిళలు అందరు కలిసి ప్రకృతికి సహజ సిద్దమైన రంగులు పూసుకుని పరస్పర పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. మ్యూజికల్ సిస్టం ముందు నృత్యాలు చేస్తూ పండుగ సంబరాలు చేసుకున్నారు. ఈకార్యక్రమంలో ఆర్య వైశ్య మహిళా ఫ్రెండ్స్ ఉమెన్స్ అసోసియోషన్ సభ్యులు రెడ్డిశెట్టి రాధికమహేష్గుప్త, కె రజిని, మమత, సంధ్య, రూపా, లావణ్య, పి రజిని, జే భవాని, రమ్య, రజిత, స్వరూప, రాణి, ఉషా, స్వప్న, ఉమా, నాగమణి, నీరజ, మాధవి, భారతి, భారతి, సువర్ణ, లక్ష్మి తదితరులు పాల్గోన్నారు.

# మోజాంజాహి మార్కెట్లో ప్రత్యేక తనిఖీ నిర్వహించిన ఫుడ్ సేఫ్టీ అధికారులు

## కార్బైడ్ రహిత పండ్ల విక్రయాలకు జీహెచ్ఎంసీ ప్రత్యేక దృష్టి

హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) : రానున్న మామిడి పండ్ల సీజన్ ను దృఎష్టిలో ఉంచుకొని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నతాధికారుల సూచనల మేరకు మోజాం జాహీ మార్కెట్ లో బుధవారం పండ్ల విక్రయదారులు పండ్ల పక్వానికి నిషేదిత కార్బైన్ ను ఉపయోగిస్తున్నారా అన్న అంశాన్ని పరిశీలించేందుకు ఫుడ్ సేఫ్టీ అధికారులు ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో జీహెచ్ఎంసీ ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లు, డిజిగ్నేటెడ్ అధికారులు, ఫుడ్ సేఫ్టీ వాహనం, ల్యాబ్ టెక్నీషియన్ లు, అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్, పోలీసు టాస్క్ ఫోర్స్ బృఎందం పాల్గొన్నారు. ఎం.జె మార్కెట్ లోని బాలాజీ ఫ్రూట్ మర్చెంట్, కాశ్మీర్ ఫ్రూట్ హౌస్, ఎన్.ఎస్.బి ఫ్రూట్ హౌస్, మదీనా ఫ్రూట్ హౌస్, క్రిస్పీ ఫ్రూట్ హౌస్ లను తనిఖీ చేశారు. తనిఖీల అనంతరం మోజాం జాహీ మార్కెట్ లోని పండ్ల వ్యాపారులకు కార్బైడ్




వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని, పండ్ల పక్వానికి తెలంగాణ ఆహార భద్రత కమిషనర్ సూచనలను పాటించాలని, అదేవిధంగా అనుమతించిన పదార్థాలను మాత్రమే పండ్ల పక్వానికి వినియోగించాలని అవగాహన కల్పించారు. ఆహార భద్రత మరియు ప్రమాణాల చట్టం 2006 ప్రకారం పండ్లను పండించే పద్దతులను అనుసరించాలని అవగాహన కల్పించారు.

# హామీలన్నీ నెరవేరుస్తా

## – ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్రెడ్డి

**– రూ.20.50 లక్షలతో సీసీ రోడ్డు, ఓపెన్ జిమ్ పనులకు శంకుస్థాపన**

హయత్ నగర్, మేజర్ న్యూస్ః తాను ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చుతానని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్రెడ్డి అన్నారు. బుధవారం మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని వీరన్నగుట్టలో రూ. 20.50 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు, ఓపెన్ జిమ్ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రాధాన్యతా క్రమంలో అన్ని సమస్యల పరిష్కారానికి కృఎషి చేస్తామన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న రాజకీయ పరిస్థితుల దృఎష్ట్యా అభివృఎద్ధి పనుల విషయంలో కొంత జాప్యం జరుగుతున్న విషయం వాస్తవమేనని, తాను ఇచ్చిన ప్రతీ హామీని తప్పక నెరవేరుస్తానన్నారు. కార్యక్రమంలో మన్సూరాబాద్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్రెడ్డి, జక్కిడి రఘువీర్రెడ్డి, పోచబోయిన జగదీశ్ యాదవ్, అనిల్ కుమార్, కొసనం వెంకటరెడ్డి, చంద్రారెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కంబాలపల్లి నరసింహయాదవ్, ప్రధాన కార్యదర్శి కోటయ్య, కోశాధికారి రవికుమార్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కాలనీ మాజీ అధ్యక్షుడు కె.కె.ఎల్.గౌడ్, కాలనీ వాసులు సంతోష్కుమార్చారి, పులుసు రవిగౌడ్, బాలాజీనాయుడు, రమేశ్ చారి, నాగేంద్రాచారి, సర్వేష్, ఎల్లస్వామి, తిరుమల కృఎష్ణ, నగేష్, శ్రీకాంత్యాదవ్, యుగంధర్చారి, బాలరాజుగౌడ్, రామకృఎష్ణాచారి, వెంకట్రావు, తిరుపతిరెడ్డి, ప్రసాద్చారి, గుండు యాదగిరిగౌడ్, అశ్విని, ధనమ్మ, కరుణశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రోటోకాల్ పాటించండి

## – జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి

హయత్ నగర్, మేజర్ న్యూస్: సమాచార లోపంతో ప్రోటోకాల్ పాటించకుండా పనులు చేస్తున్నారని జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పై మండిపడ్డారు. బుధవారం ఆయన మనసురాబాద్ డివిజన్ కార్యాలయంలో బిజెపి డివిజన్ అధ్యక్షుడు మునగాల హరీష్ రెడ్డి, ఎంజాల జగన్, శ్రీధర్ గౌడ్, కిరణ్ రెడ్డి, బిజెపి నాయకులతో కలిసి మాట్లాడారు. బుధవారం ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి గారు సమాచార లోపంతో ప్రోటోకాల్ పాటించకుండా చేసిన శంకుస్థాపన, ప్రారంభోత్సవం ప్రోటోకాల్ మేరకు సమాచారం అందించకుండా చేయడం సరైన పద్ధతి కాదన్నారు. ముందుగా తనకు తెలిపిన సమయం ప్రకారం కాకుండా వారికి నచ్చిన సమయంలో కార్యక్రమాన్ని పెట్టుకున్నారని అన్నారు. అధికారులతో ఫోన్ చేయించి మీకు సమయం ఉందా అంటూ కించపరిచే విధంగా మాట్లాడడం, చులకన చేయాలని భావన ఇంకా మానుకోరా అంటూ మండిపడ్డారు. ఇప్పటికైనా ఇలాంటి ఘటనలు పునరావృఎతం కావద్దని సూచించారు.

## నగర ఇంటెలిజెన్స్ డి.ఎస్.పి. కె. సత్తయ్య మాతృమూర్తి దివంగత కట్నా మణెమ్మ దశ దిన కర్మ కార్యక్రమం



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః హైదరాబాద్ సిటీ ఇంటెలిజెన్స్ డి.ఎస్.పి. కట్న సత్తయ్య మాతృమూర్తి కట్నా మణెమ్మ (70),ఈనెల 4వ తేదిన మృతి చెందిన నేపథ్యంలో కట్నా మణెమ్మ దశదిన కర్మ కార్యక్రమం బుధవారం రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం కుమ్మరిగూడలోని డి.ఎస్.పి. కె.సత్తయ్య స్వగృహంలో జరిగింది. ఈ సందర్భంగా డి.ఎస్.పి. కట్న సత్తయ్య,ఆయన సతీమణి కె.శివరంజనీ,కొడుకు కె. సందీప్, కె.శ్రీనిధి(ఎం.బి.బి.ఎస్.)లు ప్రత్యేకంగా సత్తయ్య కుటుంబీకులు మాతృమూర్తి కె.మణెమ్మ చిత్రపటానికి మాలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అందరికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నగరానికి చెందిన పలువురు ఇంటెలిజెన్స్,పోలీసు విభాగానికి చెందిన అధికారులు,బంధువులు,బాల్య మిత్రులు, స్నేహితులు,కుమ్మరిగూడ గ్రామస్థులు భారీగా తరలించ్చి మాతృమూరి కట్నా మణెమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి. కె.సత్తయ్య మాట్లాడుతూ తనను ఇంతటి స్థాయికి తీర్చిదిద్దడంలో తన మాతృమూర్తి అందించిన సేవలు ఏప్పటికి మర్చిపోలేనివన్నారు. మాతృమూర్తి లేనిలోటు తన కుటుంబ సభ్యులను తీవ్ర దుఃఖానికి గురిచేసిందని, అమ్మ రుణం ఏన్నటికి తీర్చలేనిదన్నారు. దశదిన కర్మ కార్యక్రమానికి నగరానికి చెందిన పలువురు స్నేహితులు,మిత్రులు, ఆత్మీయులుసైతం మండు టెండలను లేక్క చేయకుండా కట్నా మణెమ్మ దశ దిన కర్మ కార్యక్రమానికి తరలివచ్చి,ఘనంగా నివాళులు అర్పించారు.

# అక్రమార్కులతో చేతులు కలిపిన ఎస్సై అరాచకాలపై డీజీపీకి ఫిర్యాదు

- ల్యాండ్, రేషన్, ఇసుక మాఫియాలతో కుమ్మక్కు
- మార్కెట్ గోదాం నిందితులకు అండగా పెబ్బేరు ఎస్సై
- ఎస్సైపై వెంటనే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి
- బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :వనపర్తి జిల్లా పెబ్బేరు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి అవినీతి, అరాచకాలపై విచారణ జరిపి అతనిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ డీజీపీకి బీసీ పొలిటికల్ జేఏసీ ఫిర్యాదు చేసింది.బుధవారం హైదరాబాద్, లక్డీకాపూల్ లోని డీజీపీ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన అనంతరం జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ మాట్లాడారు. పెబ్బేరు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి ల్యాండ్ మాఫియా, ఇసుక మాఫియా, రేషన్ మాఫియాలతో కుమ్మక్కై నెలకు దాదాపు రూ. 10 లక్షల దాకా వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు.ఇటీవల ఓ మహిళ మెడలో నుంచి బంగారం చోరీకి గురైందని... ఆ రికవరీ మొత్తాన్ని కోర్టులో డిపాజిట్ చేసి కోర్టు ద్వారా బాధితులకు ఇవ్వాలి.. కానీ ఆయన దుర్బుద్ధితో కోర్టులో రూ. 70వేలు మాత్రమే డిపాజిట్ చేసి మిగతాది లంచంగా తీసుకొని బాధితులకు ఫోన్ పే ద్వారా రూ. 50వేలు ఒకసారి, రూ. 30 వేలు మరొకసారి వేసి మమ అనిపించారని, మరొక మహిళకు సైతం రూ. 50వేలు ఫోన్ పే చేసినట్లు తెలిపారు. ప్రధాన పత్రికలలో ఆధారాలతో సహా కథనాలు వచ్చినా జిల్లా ఎస్పీ కాని, ఐజీ కానీ చర్యలు తీసుకోవడం లేదని, అందుకే ఎస్సై అరాచకాలపై డీజీపీకి ఫిర్యాదు చేశామని అన్నారు. ఎస్సై అరాచకాలపై సాక్ష్యాధారాలు, బాధితులతో మాట్లాడిన కాల్ రికార్డింగులు, ఆయన మీద సేకరించిన అన్ని వివరాలను డీజీపీకి అందించడం జరిగిందని అన్నారు. ఎస్సై దిగజారి ప్రవర్తిస్తున్నారని, ఆఖరికి ఇనుప సామగ్రి విక్రయించే వారి నుంచి కూడా నెలకు రూ. లక్షల్లో వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. దొంగల నుంచి రికవరీ చేసిన దాని నుంచి కూడా వసూలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ఇసుక దందా, రేషన్ దందా అన్నిట్లలో ఆయనకు నెలకు వాటాలు ముట్టాల్సిందేనని చెప్పారు. చట్టం ప్రకారం మహిళ నిందితులను పట్టుకుంటే 24 గంటలలోపు పంపించాల్సి ఉంటుంది.. కాని ఈ ఎస్సై ఏకంగా 8 రోజులు స్టేషన్లోనే ఉంచారని, కనుక ఎస్సైపై చర్యలు తీసుకొని ఆయనను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి నాయకులు రాఘవేందర్ గౌడ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు గోటూరి రవీందర్ గౌడ్, రేనట్ల మల్లేష్,ముత్యాల వినోద్ సాగర్, మ్యాదరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు గొప్ప వరం సీఎం రిలీఫ్ ఫండ్

## ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : ప్రభుత్వం నుంచి అందించే సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు గొప్ప వరం లాంటిదని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ అన్నారు. శేరిలిం గంపల్లి నియోజకవర్గం పరిధిలోని మాదాపూర్ డివిజన్ గోకుల్ ప్లాట్స్ చెందిన షాహిద బేగం అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన సిఎంఆర్ఎఫ్,ఎల్ఓసి ద్వారా మంజూరైన 2,00,000/- రెండు లక్షల రూపాయల చెక్కును ఎమ్మెల్యే గాంధీ షాహిద బేగంకు అందజేశారు. దరఖాస్తు చేసుకొన్న వారందరికి సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఆర్థిక సాయంను అందిస్తున్నామన్నారు. దవాఖానలో చికిత్స పొంది ఇంటికొచ్చిన వారికి ప్రభుత్వం అందించే ఈ ఆర్థిక సాయం ఎంతగానో వారి కుటుంబానికి భరోసాగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ్లా ఇబ్రహీం, మహమ్మద్ బేగ్ ,పరుశరాం తదితరులు పాల్గొన్నారు.



అల్లాపూర్ డివిజన్ శ్రీ వివేకానంద నగర్ రోడ్ నెంబర్ 8,9,10,11 రోడ్డు అభివృద్ధి పనులకు మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆదేశాల మేరకు ఎంపి తరపున వినతిపత్రం జిహెచ్ఎంసి కమిషనర్ వంశీకృష్ణకు మేడ్చల్జిల్లా సెక్రటరీ పులిగోల్ల శ్రీనివాస్ యాదవ్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు విజయ్కుమార్, నాయకులు రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు. **– అల్లాపూర్, మేజర్న్యూస్**

## గౌతమ్ గౌడ్ ఆధ్వర్యంలో రిసోర్స్ పర్సన్‌లకు.....

# ఏకరూప దుస్తులను అందజేసిన పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ



చందానగర్,మేజర్ న్యూస్: అంతర్జాతీయ మహిళ దినోత్సవంను పురస్కరించుకుని చందానగర్ డివిజన్ పరిధిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కల్యాణ మండపంలో సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళ దినోత్సవ వేడుకలలో భాగంగా చందానగర్ సర్కిల్ పరిధిలోని ఆర్.పి ( రిసోర్స్ పర్సన్స్) లకు డ్రెస్ కోడ్ (ఏకరూప) దుస్తులను పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ, డీసీ శ్రీ మోహన్ రెడ్డి కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉషారాణి ముఖ్యఅతిథిగా పాల్గొని ఆర్ పిలకు డ్రెస్ కోడ్ లు అందచేసి ,కేక్ కట్ చేసి ఎమ్మెల్యే గాంధీ అంతర్జాతీయ మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ మహిళ లు వంటింటికె పరిమితం కాకుండా అంది వచ్చిన అవకాశాలను వునికివుచ్చుకొని అన్ని రంగాలలో ప్రావీణ్యం సాధించి ఎంచుకున్న రంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. మహిళలు అభివృద్ధి సాధిస్తే ఆ కుటుంబం ముందుకు సాగుతుందన్నారు. వ్యాపారం ,సైన్యం,వైద్యం, రాజకీయ రంగాల్లో మహిళలు ముందుకు దుసుకోపోతున్నారన్నారని సమాజం




అభివృద్ధి చెందాలన్న ప్రగతి సాధించాలన్నా మహిళలు విద్యా రంగంలో రాణించేలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు మహిళ సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలి

## తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర నేతల విజ్ఞప్తి




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ ఆవిర్భావం కోసం తమ సర్వస్వాన్ని త్యాగం చేసి పోరాడిన ఉద్యమకారులను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర కమిటీ నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం బషీర్బాగ్, ప్రెస్ క్లబ్ లో జరిగిన మీడియా సమావేశంలో జేఏసీ రాష్ట్ర చైర్మన్ సుల్తాన్ యాదగిరి ఇతర నేతలతో కలిసి మాట్లాడారు.. ఈనెల 10న మిలియన్ మార్చ్ డేను పురస్కరించుకొని గన్ పార్క్ వద్ద జరిగిన కార్యక్రమానికి హాజరైన ఉద్యమకారులందరికి అభినందనలు తెలిపారు. జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యమ సమయంలో జరిగిన మిలియన్ మార్చ్ ఒక చారిత్రాత్మక కార్యక్రమం అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణలోని సబ్బండ వర్గాలు పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారని అన్నారు. రాష్ట్ర ఏర్పాటు అనంతరం వచ్చిన ప్రభుత్వాలు ఉద్యమకారుల సంక్షేమాన్ని వదిలేశాయని ఆవేదన చెందారు. ఉద్యమకారుల కు సంక్షేమ బోర్డు, 250 గజాల స్థలంలో నాలుగు గదుల ఇల్లు, ప్రతినెల రూ. 30 వేల పెన్షన్, రూ. 20 లక్షల బీమా, 100 ఎకరాల్లో స్మృతి వనం, 50% సబ్సిడీతో కోటి రూపాయల రుణం, 1200 అమరవీరుల్లో మిగిలిన వారికి ఆర్థిక, ఉద్యోగాల కల్పన, 10,000 మంది కళాకారులకు ఉద్యోగాలు, జిల్లా కేంద్రాల్లో స్మృతి భవనాలు, ఉద్యమ కారులకు ప్రభుత్వములో భాగస్వామ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం మిలియన్ మార్చ్ డే లో పాల్గొన్న సిపిఐ సిపిఐ (ఎంఎల్), న్యూ డెమోక్రసీ, పిఓడబ్ల్యు, ఐఎఫ్టియు, ఎమ్మెల్సీ లు కోదండరాం, విజయశాంతి ,అద్దంకి దయాకర్ ,శంకర్ నాయక్, యువజన ,విద్యార్థి సంఘాల నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో జేఏసీ ప్రధాన కార్యదర్శి ప్రఫుల్ రామిరెడ్డి , బత్తుల సోమన్న ,డీలర్ యాదగిరి ,కోశాధికారి చంద్రన్న ప్రసాద్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కోతి మాధవి రెడ్డి, వేముల యాదగిరి ,కే రాజేందప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com

విలేకరులు కావలెను

కావలసిన సెంటర్లు

అల్వాల్, ఉప్పల్

ఆసక్తి గల అభ్యర్థులు

సిటీ ఇన్‌చార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్

9494662279

నంబర్‌ను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072